


తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 183 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శనివారం- 30 - మే - 2026

Published From Kurnool : Circulated at `Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## విశాఖ మెట్రోకు త్వరలో అనుమతి - అనుబంధ రవాణా వ్యవస్థపై అధికారుల కసరత్తు



విశాఖలో బహుళ రవాణా వ్యవస్థల అభివృద్ధికి ప్రణాళిక


మెట్రోకు అనుసంధానంగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు

2055 నాటికి విశాఖ పరిధిలో జనాభా పెరుగుదలకు

అనుగుణంగా రవాణా సౌకర్యాలను పెంచేందుకు చర్యలు

అమరావతి : విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు త్వరలో అనుమతి దక్కే అవకాశం కనిపిస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌ను 13 కిలోమీటర్లకు కుదిస్తూ సర్వే సంస్థ కేంద్రానికి పలు ప్రతిపాదనలను సూచించింది. గతంలో దీన్ని 20 కిలోమీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించగా తాజాగా గాజువాక నుంచి హనుమంతువాక వరకు ఈ కారిడార్ సరిపోతుందని కేంద్రానికి సూచించడం గమనార్హం. ఈ మెట్రో రైలు ప్రాజెక్టుకు అనుబంధంగా నగరానికి సమగ్ర రవాణా ప్రణాళిక రూపకల్పనపై అధికారుల కసరత్తు జరుగుతోంది. మిగతా..2లో

## అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న జనాలు




ముమ్ముందు ఎండలు మరింత పెరిగే అవకాశం

ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికలో వెల్లడి

గ్లోబల్ యాన్యువల్ టు డికెడల్ అప్‌డేట్ రిపోర్ట్

హైదరాబాద్: సాధారణంగా వేసవి అంటేనే ఎండలు మండిపోతాయి. అందులో ఎలాంటి డౌట్ లేదు. అందుకు తగ్గట్టుగానే భానుడి భగభగలు మిన్నంటుతున్నాయి. మామూలుగానే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పలుచోట్ల 45 డిగ్రీలకు పైగానే నమోదు అవుతోంది. అయితే ఈ ఎండలు మరింతగా మండే అవకాశం ఉందని వాతావరణ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. వచ్చే ఐదేళ్లలో సూర్యుడి ప్రతాపం మరింతగా ఉంటుందని ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక వెల్లడించింది. మిగతా..2లో

## తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

- ★వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం
- ★ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- ★75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- ★ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి
- ★ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి





## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు

# కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు.

వడ్లు కొనేవారు లేరు, విగ్రహాలకు హడావుడా?.

రేవంత్ సర్కార్‌పై తెలంగాణ వాదుల ధ్వజం



హైదరాబాద్, మే 29 (వార్త నిర్భయం) తెలంగాణ గడ్డపై ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు పై తెలంగాణ వాదులు నుంచి తీవ్ర విమర్శలకు దారితీసింది. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం మొత్తం హాజరుకావడాన్ని తెలంగాణ వాదులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. "ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య" అంటూ మండిపడుతున్నారు.రైతు కష్టాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు తెలంగాణ వాదులు "రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కళ్లాల్లోనే మగ్గిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతున్నారు. కొనే నాథుడే లేడు. కానీ ఆంధ్రా నాయకుడి విగ్రహ ఆవిష్కరణకు సీఎంతో పాటు మొత్తం క్యాబినెట్ బిజీగా ఉంది" అని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు."పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి సమయం లేదు కానీ, విగ్రహాల ఓపెనింగ్‌లకు మాత్రం మొత్తం ప్రభుత్వ యంత్రాంగం కదులుతోంది. ఇదేనా రైతు ప్రభుత్వం అంటే?" అని ప్రశ్నిస్తున్నారు. రైతు సమస్యలను గాలికొదిలేసి విగ్రహాల ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు."ఎన్కౌంటర్ల నేపథ్యం మరిచారా? "తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఎన్కౌంటర్ల పేరుతో వందలాది తెలంగాణ బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపారు. ఆ పాలనా కాలంలోని ముఖ్యనేత విగ్రహాన్ని నేడు తెలంగాణ నడిబొడ్డున పెట్టడం అంటే అమరుల త్యాగాలను అవమానించడమే" అని తెలంగాణ వాదులు ఆవేదన వ్యక్తం చేశారు."ఉద్యమకారుల రక్తపు మరకలు ఆరకముందే ఆ చరిత్రకు ప్రతినిధిగా ఉన్న వ్యక్తి విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ ద్రోహం కాక మరేంటి?" అని నిలదీస్తున్నారు.కాంగ్రెస్‌పై 'తెలంగాణ ద్రోహి' ముద్ర ఈ చర్యతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ద్రోహిగా ప్రజల ముందు ముద్ర వేసుకుందని తెలంగాణ వాదులు ధ్వజమెత్తారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అనే పేరు చెప్పుకుని, తెలంగాణ మనోభావాలను కించపరిచేలా వ్యవహరించడం దారుణం. ఇది ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేక చర్య" అని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు తెలంగాణ అమరవీరులకు, ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధమైన తెలంగాణ వాదులు డిమాండ్ చేశారు.

## ప్రతి ఓటును కాపాడుకోవాలి



- ఎస్ఐఆర్ సమయంలో అనుసరించాల్సిన తీరుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్
- హాజరైన మీనాక్షి నటరాజన్ తదితర నేతలు
- బెంగాల్ లో 93 లక్షల ఓట్లను తొలగించారన్న మహేశ్ గౌడ్

హైదరాబాద్: దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మిగిలిపోయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియను ఈసీ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియ సమయంలో మిగతా..2లో

## తీవ్రమైన వడగాల్పులతో దేశంలో ఒక్క రోజే 3,400 అదనపు మరణాలు





- ఐదు రోజుల వడగాలుల వల్ల దాదాపు 30,000 మంది మరణాల బారిన పడతారని వెల్లడి
- అమెరికాలోని కాలిఫోర్నియా బర్కిలీ విశ్వవిద్యాలయంలోని ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్ అధ్యయనం

ఢిల్లి : దేశవ్యాప్తంగా వడగాలులు బీభత్సం సృష్టిస్తున్న వేళ ఓ అధ్యయనం షాకింగ్ విషయాలను వెల్లడించింది. దేశంలో తీవ్రమైన ఎండ, వడగాలులు నమోదైన రోజు సగటున సుమారు 3,400 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని

## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్పు, విద్యార్థుల భవిష్యత్ పై శ్రద్ధ లేదు

- సీబీఎస్ ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోని వైనం
- దీనిపై మండిపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



ఢిల్లి : సీబీఎస్‌ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మౌనంగా ఉండడం, కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ కంటే, తన ప్రభుత్వ మనుగడే ముఖ్యమని అర్థమవుతోందని అన్నారు. రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టి, దానికి సంబంధించిన మీడియా కథనాలను కూడా జత చేసి, వాటిని ప్రజలు అందరూ జాగ్రత్తగా చదవాలని కోరారు. సీబీఎస్ ఈ 'ఓఎస్ ఎం' కోసం జూజువీూ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడంపై మొదటి రోజు నుంచే తాను స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే దేశంలోని యువతకు అసలు నిజం తెలుసుకునే హక్కు ఉందన్నారు. "సీబీఎస్ ఈ కంప్యూటర్ స్క్రీన్ ఆధారిత మార్కింగ్ (ఓఎస్ ఎం) టెండర్ల కోసం మూడుసార్లు పిలిచింది. మొదటిసారి ఒక్కరు కూడా టెండర్ వేయలేదు. రెండోసారి సరైన అర్హత ఉన్నవారెవరూ రాలేదు. మిగతా..2లో

## ఇకపై విద్యార్థినులకు ప్రతినెలా 3 పీరియడ్స్ సెలవులు మహిళలకు 6నెలలపాటు ప్రసూతి లీవ్స్

- అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలకు జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి సెలవులు
- కేరళలో యూడీఎఫ్ గవర్నమెంట్ పాలసీ డిక్లరేషన్



ఢిల్లి : కేరళలో చదువుకునే అమ్మాయిలకు ప్రతినెలా మూడు రోజులపాటు పీరియడ్స్ (రుతుక్రమం) సెలవులు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలకు జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి (మెటర్నిటీ) సెలవులు అమలు చేయాలని నిశ్చయించింది. కేరళ 16వ అసెంబ్లీ మొదటి సమావేశాల సమయంలో ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రసంగిస్తూ కీలక విషయాలు వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన వీడీ సతీశన్ ప్రభుత్వం రాష్ట్ర అసలు ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందు ఉంచుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం త్వరలోనే పూర్తి వివరాలతో కూడిన ఒక శ్వేతపత్రం విడుదల చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థినులకు ప్రతి నెలా 3 రోజుల రుతుక్రమ సెలవులు, అసంఘటిత రంగంలోని మహిళలకు 6 నెలల ప్రసూతి సెలవుల నిర్ణయాన్ని ప్రకటించారు.

### ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక నియామకాలు

ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నియామకాలు చేపడుతుందని గవర్నర్ తెలిపారు. మిగతా..2లో

## ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..




- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు
- 18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక
- ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం
- పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు,

## తమిళనాడులోని యోగా లక్ష్మీ నరసింహస్వామిని

# దర్శించుకున్న లోకేశ్

- తమిళనాడులోని ప్రసిద్ధ యోగ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీ యోగ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి కేశ్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, కే.మురళీ మోహన్ తదితరులు




అమరావతి : మంత్రి నారా లోకేశ్ తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. రాణిపేట జిల్లా షోలింగర్ పట్టణంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శ్రీ అమృతవల్లి తాయారు యోగ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. ఈ ఉదయం షోలింగర్‌కు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కొండపై ఉన్న యోగ నరసింహస్వామి ఆలయానికి చేరుకోవడానికి మంత్రి లోకేశ్ రోప్‌వే మార్గాన్ని ఎంచుకున్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రి లోకేశ్‌కు వేదాశీర్వచనం చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. మిగతా..2లో

## స్కూళ్లు, హాస్టళ్లకు సోలార్ పవర్!

## 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరిత ఇంధన (గ్రీన్ ఎనర్జీ) హబ్‌గా మార్చడమే కాకుండా, విద్యుత్ నెట్‌వర్క్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది.




అమరావతి : ఇందులో భాగంగా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-3' కింద సుమారు రూ. 22,000 కోట్లతో రూపొందించిన భారీ ప్రతిపాదనలను ప్రభుత్వం సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాబోయే ఆరు నెలల కార్యాచరణ, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతితో పాటు ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### తమిళనాడులోని యోగా లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న లోకేశ్

అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కాలి నడకన 420 మెట్లు ఎక్కి దర్శనం: యోగ నరసింహస్వామి ఆలయ దర్శనం ముగిసిన తర్వాత, దానికి సమీపంలోనే మరో కొండపై కొలువై ఉన్న శ్రీ యోగ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని కూడా మంత్రి సందర్శించారు. ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడానికి ఆయన కాలి నడకన 420 మెట్లు ఎక్కి కొండపైకి చేరుకున్నారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు సమర్పించారు. దర్శనాలు ముగించుకుని తిరిగి వస్తున్న మార్గమధ్యలో మంత్రి లోకేశ్ అక్కడకు వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరించారు. వారితో కాసేపు ముచ్చటించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో మంత్రి లోకేశ్ వెంట పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, డాక్టర్ కె. మురళీ మోహన్‌తో పాటు ఇతర ముఖ్య నాయకులు, స్థానిక అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీవ్రమైన వడగాల్పులతో దేశంలో ఒక్క రోజే 3,400 అదనపు మరణాలు

తాజా అధ్యయనం అంచనా వేసింది. ఇదే పరిశోధన మరో భయంకర విషయాన్ని కూడా చెప్పింది. వడగాల్పుల తీవ్రత వరుసగా ఐదు రోజుల పాటు కొనసాగితే, ఆ మరణాల సంఖ్య ఏకంగా 30,000 వరకు చేరుకునే అవకాశం ఉందని అధ్యయనం హెచ్చరించింది. పర్యావరణ మార్పులు దేశంలోని ప్రజల మరణాలకు ఎలా కారణం అవుతున్నాయనేది ఈ అధ్యయనం స్పష్టం చేసింది. అమెరికాలోని 'యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ'కి చెందిన 'ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్' పరిశోధకులు పియూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ ఈ అధ్యయనం చేశారు. భారత్ లోని అన్ని జిల్లాల్లో మరణాలను అంచనా వేసేందుకు ఈ బృందం దేశంలోని 10 నగరాల్లో తీవ్రమైన ఎండ, వడగాలులకు సంబంధిత మరణాలను విశ్లేషించింది. ఈ అధ్యయనం ఫ్రాంటియర్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురితమైంది. దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (జ=ా) నుంచి సేకరించిన జిల్లా స్థాయి మరణాల రికార్డులు, 2024 జనాభా అంచనాలను విశ్లేషించి పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు.

### 'అదనపు మరణాలు' డేటా ఆధారంగా

ఈ అధ్యయనానికి సంబంధించిన విషయాలను పరిశోధకులు పీయూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్త అధ్యయనాలు వేడికి సంబంధిత మరణాలు పెరుగుతున్నాయని చెబుతున్నప్పటికీ భారత్ లోని పలు జిల్లాల్లో వడగాలులు మరణాలను ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై సరైన సమాచారం అందుబాటులో లేదన్నారు. ఈ నేపథ్యంలో నమోదైన 'అదనపు మరణాలు' డేటా ఆధారంగా పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు. ప్రజారోగ్యం విభాగంలో 'అదనపు మరణాలు' అనేది ఒక నిర్దిష్టమైన కొలమానంగా చెబుతుంటారు. అకస్మాత్తుగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, మహమ్మారులు, తీవ్రమైన వడగాల్పుల సమయంలో సాధారణం సంఖ్య కంటే ఎక్కువగా నమోదయ్యే మరణాలనే 'అదనపు మరణాలు' అని పరిగణిస్తారు. ఆ మరణాల ఆధారంగానే ఈ నివేదికను పరిశోధకులు రూపొందించారు. గత కొన్ని రోజులుగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, హరియాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు మించిపోయాయి. ఉత్తర, మధ్య, తూర్పు భారతదేశంలో తీవ్రమైన వడగాలులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంభవించే మొత్తం ఎండ మరణాల్లో సింహభాగం ఐదు రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోనే అత్యధికంగా మరణాలు నమోదవుతున్నాయని తెలిపింది. ఐదు రోజుల వడగాలుల సమయంలో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే సుమారు 8,100 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని చెప్పింది. అదే సమయంలో అహ్మదాబాద్, జైపుర్, సూరత్ వంటి జిల్లాల్లో ఒక్కోసారి 250కి పైగా అదనపు మరణాలు సంభవిస్తున్నాయని తమ నివేదికలో పరిశోధకులు పేర్కొన్నారు.

## ప్రతి ఓటును కాపాడుకోవాలి

అనుసరించాల్సిన తీరుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ నేతలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గాంధీ భవన్ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మాస్టర్ ట్రైనీలకు ఏఐసీసీ శిక్షణ విభాగానికి సంబంధించిన సౌరభ్, అనూష, నిశాంత్ శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనీలు రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో బీఎల్ఏలకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సంఘటన్ సృజన్ అభియాన్ ప్రక్రియను పకడ్బందీగా చేశామని వెల్లడించారు. జిల్లా కమిటీలు, మండల కమిటీలు దాదాపు పూర్తి చేశామని చెప్పారు. పశ్చిమబెంగాల్ లో 93 లక్షల ఓట్లను తొలగించారని.. బీజేపీ చేసిన కుట్రలతో అక్కడ ప్రభుత్వమే మారిపోయిందని మండిపడ్డారు. తెలంగాణలో అలాంటి కుట్రలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు.

## అధిక ఉష్ణోగ్రతలతో అల్లడిపోతున్న జనాలు

2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 1.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఫలితంగా రాబోయే రోజుల్లో భానుడి భగభగలు మరింత భయం కలిగిస్తాయనేది సుస్పష్టం. మరి ఈ ఉష్ణోగ్రతలు పెరగడానికి గల కారణాలు ఏంటి? ప్రపంచ దేశాలు తీసుకోవాల్సిన చర్యలేంటి? పారిస్ ఒప్పందం ఏం చెబుతోంది.? ఇప్పటికే పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనాలు ఠారెత్తిపోతున్నారు. ఊపిరి తీసుకోవడానికి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రపంచ వాతావరణ సంస్థ ఓ ఆందోళనకర విషయం చెప్పింది. ఇప్పుడేం చూస్తున్నారు? ముందుంది అసలు కథ అని పక్కాగా లెక్కలతో సహా ఓ నివేదిక విడుదల చేసింది. గ్లోబల్ యాన్యువల్ టు డికెడల్ అప్‌డేట్ అనేది ఈ రిపోర్ట్ పేరు. ఈ నివేదిక ఆధారంగా చూస్తే రాబోయే రోజుల్లో ఇప్పటి కన్నా అత్యధిక ఉష్ణోగ్రతలు చూడబోతున్నాం. ఇక్కడ అక్కడ అని కాదు. ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు ఇప్పటి కన్నా కనీసం 1.5 డిగ్రీల మేర పెరిగే అవకాశముందన్నది. ఈ నివేదిక సారాంశం. కొన్నేళ్లుగా అంతర్జాతీయంగా నమోదవుతున్న సగటు ఉష్ణోగ్రతలను లెక్కగట్టిన ప్రపంచ వాతావరణ సంస్థ ఐక్యరాజ్య సమితి, బ్రిటన్‌లోని మెట్ ఆఫీస్‌తో పాటు మరి కొన్ని వాతావరణ సంస్థలతో కలిసి సంయుక్తంగా అధ్యయనం చేసింది. ఆ వివరాలనే ఇప్పుడు రిపోర్ట్ రూపంలో వెల్లడించింది. మరో ఐదేళ్లపాటు కొనసాగే అవకాశాలు : ప్రపంచ వాతావరణ సంస్థ విడుదల చేసిన నివేదికలోని అంశాలను చూస్తే గడిచిన 5 సంవత్సరాల ఉష్ణోగ్రతల పెరుగుదలపై పరిశోధనలు చేశారు. దాని ఆధారంగా వచ్చే ఐదేళ్లలో ఉష్ణోగ్రతలు ఎలా ఉంటాయనే విషయాన్ని అంచనా వేశారు. ఈ నివేదిక ప్రకారం పారిశ్రామికీకరణకు ముందున్న ఉష్ణోగ్రతలతో పోల్చుకుంటే 2026 నుంచి 2030 మధ్య కాలంలో ఉష్ణోగ్రతలు 1.3 నుంచి 1.9 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. అందులో భాగంగానే వచ్చే ఐదేళ్లలో ఏదో ఒక సంవత్సరంలో 1.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం 86% ఉందని స్పష్టం చేసింది. అయితే ఐదేళ్ల పాటు కూడా ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశాలు కూడా ఉన్నాయన్నది ఈ నివేదిక చెప్పిన మరో కీలక విషయం. ""బొగ్గుతో కరెంట్ ని ఉత్పత్తి చేయకూడదు. చేస్తే ఏమవుతుందంటే తొలుత ఆ బొగ్గు కాల్చడం వల్ల కార్బన్ డైక్సైడ్ వాతావరణంలో కలుస్తుంది. అలా ఎక్కువ రావడం వల్ల సూర్యాకిరణాలను వెనక్కి పంపించకుండా అడ్డుగా వస్తాయి. ఆ కారణంగా ఉష్ణోగ్రత్త పెరుగుతోంది. వాతావరణంలో చాలా మార్పులు జరుగుతాయి.

## ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..

దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు. ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## విశాఖ మెట్రోకు త్వరలో అనుమతి - అనుబంధ రవాణా వ్యవస్థపై అధికారుల కసరత్తు

### మొదటి పేజి తరువాయి

2055 నాటికి విశాఖ పరిధిలో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని పలు రకాలైన రవాణా సౌకర్యాలను ఏ విధంగా పెంపొందించాలనే దానిపై వ్యూహాత్మక ప్రణాళికలను సిద్ధం చేస్తుండటం విశేషం.

**ప్రధాన ప్రణాళికలు:**

నాణ్యమైన ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం అంటే ప్రజలు ప్రజా రవాణాపై ఆసక్తిని కనబరిచి, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించేలా చేయడం ఇందులో ప్రధానమైనది. అందుకుగాను ప్రజారవాణా కారిడార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టులో ఎంతో కీలక పాత్రను పోషించనుంది. పాదచారులకు ప్రత్యేక మార్గాల ఏర్పాటు చేయడం, సైక్లిస్టులకు ప్రత్యేక మార్గాలను అభివృద్ధి చేయడం. ఈ మార్గాల్లో మరే వాహనాలు వెళ్లవు. ముఖ్యమైన ప్రాంతాలకు ఇవి అనుసంధానంగా ఉంటాయి. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాలు సులభంగా రాకపోకలను సాగించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందుకోసం రింగురోడ్లు, కొత్త అనుసంధాన రోడ్లు, ఫ్లైవంతెనలు, అండర్‌పాస్‌లను నిర్మించాలి. పార్కింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. వీధుల్లో వాహనాలు నిలపడం నిషేధించాలి. వీధుల్లో బహుళ అవసరాల పార్కింగ్ స్థలాలను అభివృద్ధి చేయాలి. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో వెడల్పయిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలి. ఎన్ఏడీ, హనుమంతువాక, ఎల్ఐసీ కూడలి వంటి చోట్ల ఇవి అవసరం. విశాఖలో డబుల్ డెక్కర్ మెట్రో రైల్ : విశాఖలో చేపట్టనున్న 3 కారిడార్లలో కీలకమైన స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది మధ్య దాదాపు 25 కిలోమీటర్ల పొడవైన కారిడార్ లో డబుల్ డెక్కర్ మెట్రో రైల్ నిర్మించాలని రాష్ట్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈ మార్గంలో ప్రస్తుత నేషనల్ హైవేపై ఫ్లైఓవర్ నిర్మించాలని సూచించింది. దాని పైన డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ నిర్మించి మెట్రో రైలు నడపాలి అన్నదే ప్రణాళిక. ప్రాజెక్టు అంచనా వ్యయం పెరుగుతుంది : జాతీయ రహదారి మధ్యలో నుంచి కారిడార్ నిర్మించి మెట్రో రైల్ నడపడం అనేది ఉత్తమ మార్గమని, ఫ్లై ఓవర్ పై డబుల్ డెక్కర్ ద్వారా ఆశించిన స్థాయిలో ప్రయాణికుల నుంచి ఆదరణ అనుమానం అన్న సందేహాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ వ్యక్తం చేసింది. ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరుగుతుందని తెలియజేసింది. తొలి దశలో మూడు కారిడార్లు : విశాఖ మెట్రో తొలి దశ ప్రాజెక్టుకు రూ.11,000 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మెట్రోను మొదటి దశలో మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ సైతం సిద్ధం చేశారు. మూడు కారిడార్లలో కలిపి మొత్తం 46.22 కిలోమీటర్ల, 43 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ మెట్రోరైల్ ప్రాజెక్టును డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో ఎన్ ఏడీ, తాటిచెట్లపాలెం, గురద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాక వద్ద ఇంటిగ్రేటెట్ మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.

## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప, విద్యార్థుల భవిష్యత్ పై శ్రద్ధ లేదు

### మొదటి పేజి తరువాయి

చివరకు, మూడోసారి కంపెనీకి టెండర్ వచ్చేలా, అర్హతలను, నిబంధనలను, సాంకేతిక ప్రమాణాలను మార్చారు. స్కానింగ్ క్వాలిటీ (రిజల్యూషన్ ) కూడా తగ్గించారు. రోబోటిక్ స్కానర్ ఉండాన్న నిబంధనను తీసేశారు. సీఎంఎంఐ సర్టిఫికేషన్ స్థాయిని లెవెల్ 5 నుంచి లెవెల్ 3కి తగ్గించారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పులు జరిగితే వేసే జరిమానాలను కూడా రద్దు చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టీసీఎస్ మూడో రౌండ్ లో అర్హత సాధించినప్పటికీ ఓడిపోయింది. కానీ గతంలో ఘోరమైన వైఫల్యాల రికార్డు ఉన్న జూజువీూ కంపెనీ మాత్రం టెండర్ దక్కించుకుంది. మరి ఈ రోజు సీబీఎస్ ఈ విద్యార్థులు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారు? సరిగ్గా స్కాన్ చేయని జవాబుపత్రాలు, పేజీలు కనిపించకపోవడం, పనిచేయని ఎవాల్యుయేషన్ పోర్టల్ గురించే కదా!" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

### దీనికి బాధ్యులు ఎవరు?

దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు, కనీసం ఒకటి లేదా రెండేళ్లపాటు మరింత ప్రిపరేషన్ అవసరమని ఉపాధ్యాయులు సీబీఎస్ ఈని హెచ్చరించినప్పటికీ, తొందరపాటుతో దీనిని ముందుకు నెట్టారని రాహుల్ అన్నారు. "అందుకే నేను మళ్లీ అడుగుతున్నాను. జూజువీూ కంపెనీనే గెలవాలని ఎవరు అనుకున్నారు? ఆ కంపెనీ అర్హత సాధించేవరకు ఎవరు నిబంధనల స్థాయిని ఒక్కో మెట్టు తగ్గించారు? దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సీబీఎస్ ఈ స్పందిస్తూ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఇది బాధ్యతారాహిత్యం. ఈ పనిని సరిగ్గా చేయగల ఉత్తమ కంపెనీకి నిజాయితీగా కాంట్రాక్ట్ ఇచ్చారా? లేదా? అనేది అసలు ప్రశ్న " అని రాహుల్ గాంధీ నిలదీశారు.

### 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్ ఏమిటి?

నిబంధనలను పూర్తిగా మార్చేసిన తర్వాత మాత్రమే అర్హత సాధించిన ఒక కంపెనీ చేతికి 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్ ను అప్పగించారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రశ్నలు అడిగినందుకు నన్ను విమర్శిస్తున్న బీజేపీ మంత్రులకు నేను చెప్పేది ఒక్కటే. నేను మొదటి రోజు నుంచి స్వతంత్ర న్యాయ విచారణను డిమాండ్ చేస్తున్నాను. దీనిని కేవలం సీబీఎస్ ఈకే పరిమితం చేయకుండా, జూజువీూ కంపెనీకి ఇచ్చిన ప్రతి కాంట్రాక్ట్ పై విచారణ జరపాలి. మన యువతకు నిజం తెలియాలి. మోదీజీ సీబీఎస్ ఈ గందరగోళంపై మీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం అనేది దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. మీకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాదు, కేవలం మీ ప్రభుత్వం పడిపోకుండా చూసుకోవడమే ముఖ్యం."

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

ఆ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ చెక్ చేశారా? ఓఎస్ ఎం కోసం సీబీఎస్ ఈ జూజువీూ కంపెనీకి టెండర్ ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరామ్ రమేశ్ మండిపడ్డారు. "ఈ పరీక్ష నిర్వహణ కోసం కాంట్రాక్ట్ పొందిన జూజువీూ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ చెక్ చేశారా? ఈ కంపెనీని గతంలో 'గ్లోబరీనా' అని పిలిచేవారని, అది అనేక వివాదాల్లో చిక్కుకుందని సీబీఎస్ ఈకి తెలియదా? లేదా మోదీ ప్రభుత్వంలోని రాజకీయ పెద్దల నుంచి ఈ కాంట్రాక్ట్ జూజువీూ కంపెనీకే ఇవ్వాలని ఏమైనా ఒత్తిడి వచ్చిందా? సీబీఎస్ ఈ ఈ విషయంలో నిజాలు దాచకుండా వెండర్ల ఎంపిక, నిబంధనల మార్పు, పరీక్షలకు ముందు జరిగిన బోర్డు సమావేశాల వివరాలు అన్నింటినీ బహిరంగపర్చాలి. బురదజల్లే రాజకీయాలు పక్కనపెట్టి, ప్రధానమంత్రి స్వయంగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

## ఇకపై విద్యార్థినులకు ప్రతినెలా 3 పీరియడ్స్ సెలవులు- మహిళలకు 6నెలలపాటు ప్రసూతి లీవ్స్

### మొదటి పేజి తరువాయి

దీని వల్ల గిరిజన భూ చట్టాలపై ఉన్న ఆందోళనలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు అవసరమైన భూచట్టాల్లో మార్పులు తెస్తామన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికకు ప్రాధాన్యత ఇస్తూ ఒక మీడియా సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని ఇతర నగరాల్లో కూడా నిర్వహిస్తామని తెలిపారు.

ఉచిత ఆరోగ్య బీమా పథకం

గవర్నర్ కేరళ యూడీఎఫ్ ప్రభుత్వ పాలసీని వివరిస్తూ మరో కీలక విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ పేరుతో సరికొత్త ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని యూడీఎఫ్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఉమెన్ 'చాందీ ఆరోగ్య బీమా పథకం' కింద ఒక కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తామని చెప్పారు. అయితే ఈ పథకాన్ని ఎలా అమలు చేస్తారు? ఎప్పటి నుంచి ఇది అందుబాటులోకి వస్తుంది? అనే వివరాలను మాత్రం ఆయన చెప్పలేదు. అంతేకాదు ప్రస్తుతమున్న 'కారుణ్య బీమా పథకం'ను మార్చి దీనిని తెస్తారా? లేదా ఇతర బీమా పథకాలను ఇందులో కలుపుతారా అనేది కూడా ఇంకా తెలియాల్సి ఉంది.

ప్రతిపక్షాల విమర్శలు

ప్రభుత్వ విధాన ప్రసంగంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి స్పష్టమైన విధానాలు కానీ, కేరళ భవిష్యత్తుకు సంబంధించిన రోడ్ మ్యాప్ కానీ లేవని ప్రతిపక్ష నేత పినరయి విజయన్ ఆరోపించారు. అసలు ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తుంటే, యూడీఎఫ్ ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉందని మండిపడ్డారు. కష్టకాలంలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేలా ఎలంటి ప్రకటనలు చేయలేదన్నారు. కేరళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చూపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాము (ఎల్ డీఎఫ్ ) అధికారం నుంచి తప్పుకునేటప్పుడు కూడా, ప్రభుత్వ ఖజానాకు రూ.5,429 కోట్లకుపైగా బదిలీ చేశామని విజయన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయాన్ని సతీశన్ ప్రభుత్వం దాచిపెడుతోందన్నారు. పారిశ్రామిక రంగం, కిఫ్బీ కుటుంబశ్రీ పథకాల గురించి ప్రభుత్వం మాట్లాడడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తన వాగ్దానాల నుంచి పక్కకు తప్పుకుంటోందని ఆరోపించారు. గత ఐదేళ్లలో కేరళ రాష్ట్ర రుణాలు 5 శాతం మేర తగ్గాయని, దేశంలో ఎక్కువ అప్పులున్న మొదటి 18 రాష్ట్రాల జాబితాలో కేరళ లేదని పినరయి విజయన్ గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు చూస్తుంటే, కేరళ అభివృద్ధి ఆగిపోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ విషయంలో ప్రభుత్వ నిర్ణయం రైటే

కానీ వందేమాతరం గీతం విషయంలో కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని పినరయి విజయన్ అన్నారు. వందేమాతరం పాడేటప్పుడు లేచి నిలబడాల్సిన అవసరం లేదని, అలాగే ఆ గీతాన్ని పూర్తిగా పాడాలనే నిబంధన కూడా ఏమీ లేదని చెప్పారు. అయితే, వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించకపోవడం గౌరవప్రదం కాదని బీజేపీ ఎమ్మెల్యే వి మురళీధరన్ విమర్శించారు.

అది పొరపాటున జరిగిందా?

కాగా, గవర్నర్ ప్రసంగం చేసే సమయంలో డీజీపీ అసెంబ్లీలోకి రావడం ప్రోటోకాల్ ఉల్లంఘన అవుతుందని పినరయి విజయన్ అన్నారు. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. సాధారణంగా గవర్నర్ ప్రసంగం సమయంలో డీజీపీ అసెంబ్లీలో ఉండకూడదనే సంప్రదాయం ఉందని ఆయన చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ, పొరపాటున లేదా నిర్లక్ష్యం వల్ల అలా జరిగి ఉండవచ్చని అన్నారు.

ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడడం లేదు?

మరోవైపు ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర ప్రభుత్వం ఈడీ దాడులు చేయిస్తూ, వేట కొనసాగిస్తోందని పినరయి విజయన్ ఆరోపించారు. కేజ్రీవాల్ విషయంలో ఈ విషయం స్పష్టమైందని,

## స్కూళ్లు, హాస్టళ్లకు సోలార్ పవర్! 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళు.

### మొదటి పేజి తరువాయి

గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద ఉత్పత్తి అయ్యే ఇంధనాన్ని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లను వేయనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ 18 గిగావాట్ల విద్యుత్‌లో సోలార్ ద్వారా 11 గిగావాట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 7 గిగావాట్లు ఉత్పత్తి కానుంది. ఈ మెగా ప్రాజెక్టు కోసం 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు కానున్నాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ నెట్‌వర్క్ పూర్తయితే విశాఖ డేటా సెంటర్లకు అవసరమైన నిరంతర విద్యుత్ అందుతుందని, తద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్కూళ్లు, హాస్టళ్లలో 'నెట్ జీరో' విప్లవం.. సబ్సిడీలతో సోలార్ ప్యానెళ్లు

ప్రభుత్వ భవనాలపై విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలారైజేషన్ ప్రక్రియను రెస్కో (=జుాజా) మోడల్, నెట్ మీటరింగ్ విధానంలో ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేశారు. దీనితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 2,898 స్కూళ్లు, హాస్టళ్లను 'నెట్ జీరో హెల్తీ క్యాంపస్'లుగా మార్చేందుకు గుర్తించారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ ప్రస్తుతం దేశంలోనే నాల్గో స్థానంలో ఉందని, దీనిని అగ్రస్థానానికి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును ఆగస్టు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని, బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు బిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

దేశంలోనే తొలిసారి 'డిజిటల్ ట్విన్ గ్రిడ్'.. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవడంలో ఎప్పుడూ ముందే ఉండే ఏపీ ప్రభుత్వం, విద్యుత్ రంగంలో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో ఏపీఈపీడీసీఎల్ పరిధిలో సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా దేశంలోనే మొదటిసారిగా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్'ను రూపొందిస్తున్నారు.

కరెంట్ పోతే వెంటనే ఈ నెంబర్ కు కాల్ చేయండి..

ఇక విద్యుత్ డిమాండ్ విషయానికి వస్తే.. జూన్ 2026 నుండి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. గత మే 21న రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని, గత ఏప్రిల్-మేతో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ వినియోగం 16.77 శాతానికి పైగా పెరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల (131 ప్రాంతాల్లో 577 స్టేషన్లు) ఏర్పాటును, రైతులకు లాభం చేకూర్చే కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల స్థాపనను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

సీఎం చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ బృందం భేటీ

మరో ముఖ్య పరిణామంలో, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయింది. ఏపీ ట్రాన్స్‌కో మరియు డబ్ల్యూఈఎఫ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో దేశంలోనే మొట్టమొదటి థీమాటిక్ సెంటర్ ' (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్) ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ సెక్యూరిటీ రంగాలపై ఈ కేంద్రం ప్రధానంగా అధ్యయనం చేయనుంది.

విద్యుత్ ఛార్జీలు తగ్గింపుపై సీఎం కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పూర్తి ఫలితాల ఆధారంగా పనిచేయాలని, విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులను దీనితో అనుసంధానం చేయాలని సూచించారు. రాబోయే దావోస్ ప్రపంచ సదస్సు నాటికి ఆంధ్రప్రదేశ్ సాధించిన గ్రీన్ ఎనర్జీ పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా అద్భుతమైన బెస్ట్ మోడల్స్ తయారు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

### మొదటి పేజి తరువాయి




హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

### చివరి గింజ వరకు కొంటాం

రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

### తడిసిన ధాన్యం కూడా కొనుగోలు

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

### రవాణా కోసం ప్రత్యేక చర్యలు

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## కేరళ మాజీ సీఎం ఈడీ దాడులు బీజేపీ రాజకీయ కక్షసాధింపే.

### ప్రజాస్వామ్యవాదులు, వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలి: పిలుపు.

### బీఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్.



హైదరాబాద్ మే 29 (వార్త నిర్భయం) కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్‌పై ఈడీ దాడులు బీజేపీ కేంద్ర ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యేనని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ మండిపడ్డారు. శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన, దేశంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ సంస్థలను బీజేపీ కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం అత్యంత ప్రమాదకర పరిణామమని పేర్కొన్నారు. పినరయి విజయన్‌పై ఈడీ పేరుతో జరుగుతున్న రాజకీయ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీకి రాజకీయంగా ఎదురు నిలిచే వామపక్ష శక్తులను, ప్రజాస్వామ్యవాదులను భయపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. దేశంలో మైనారిటీలు, బహుజనులపై దాడులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం వంటి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని బీజేపీ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు విచారణ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని దండి వెంకట్ విమర్శించారు. దేశంలోనే కేరళలో ప్రజా సంక్షేమ పాలన అందించిన వామపక్ష ప్రభుత్వంపై రాజకీయ కక్షతో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇలాంటి రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, బహుజన వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విదేశీ నేతలకు 'మెలోడీ'... స్వదేశీ ప్రజలకు 'ధరల' వేడి!


### పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రంపై ఎన్ ఎస్ యు ఐ వినూత్న నిరసన




వనపర్తి బ్యూరో , మే 29 (వార్త నిర్భయం) "విదేశీ నేతలకు మెలోడీ చాక్లెట్లు పంచుతున్న ప్రధాని మోడీ, స్వదేశీ ప్రజలపై మాత్రం ధరల భారాన్ని మోపుతున్నారు" అంటూ వనపర్తి ఎన్ ఎస్ యు ఐ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. ఇటీవల ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి ప్రధాని మోడీ 'మెలోడీ' చాక్లెట్ ఇవ్వడాన్ని గుర్తు చేస్తూ ఈ నిరసనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ మాట్లాడుతూ, "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై విదేశీ ప్రతినిధులకు తీపి చాక్లెట్లు పంచుతూ ఆనందిస్తోంది. కానీ, అదే సమయంలో దేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ వారి జీవితాలను చేదుగా మారుస్తోంది" అని ధ్వజమెత్తారు. నేతలకు 'మెలోడీ' పంచే ప్రధాని గారికి, స్వదేశంలో సామాన్యుడి 'గోడు' ఎందుకు వినిపించడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు చీూఖ× ఆధ్వర్యంలో పోరాటాలు ఆపబోమని బి. శ్రీకాంత్ హెచ్చరించా ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ ముఖ్య నాయకులు అనిల్ కుమార్, అబ్రార్, శివకుమార్, శరత్, రాకేష్, నరేష్, శివ, మధు, మన్యం రఘు, శివాజీ, అమర్, జునైద్, శ్రీకాంత్ చారి, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి గాదె వెంకట్ రెడ్డి మృతి.

### సీఎం రేవంత్ రెడ్డి సంతాపం.



హైదరాబాద్, మే 29 ( వార్త నిర్భయం ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా సేవలందించిన సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకట్ రెడ్డి మృతి చెందడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన వెంకట్ రెడ్డి గారు మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు విశేష సేవలందించారని సీఎం గుర్తుచేసుకున్నారు. సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచిన వెంకట్ రెడ్డి గారు ప్రజాహిత కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన మరణం రాజకీయ రంగానికి తీరని లోటని సీఎం అభిప్రాయపడ్డారు. గాదె వెంకట్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ముఖ్యమంత్రి తెలియజేశారు.

## నీట్ పరీక్షలకు భారత వాయుసేన సహాయం

### ప్రశ్నాపత్రాల భద్రతకు కేంద్రం కఠిన చర్యలు.




న్యూఢిల్లీ, మే 29 (వార్త నిర్భయం,) దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్-యూజీ పరీక్షల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో వెలుగుచూసిన పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో, ఈసారి పరీక్ష నిర్వహణను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల రవాణా కోసం భారత వాయుసేన సహాయాన్ని వినియోగించనున్నారు. జూన్ 21న దేశవ్యాప్తంగా జరగనున్న ఈ పరీక్షకు సుమారు 22 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ప్రశ్నాపత్రాల భద్రత, సమయపాలన, లాజిస్టిక్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్‌టీఏ ఉన్నతాధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొని పరీక్షా నిర్వహణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రశ్నాపత్రాల తయారీ, ముద్రణ, భద్రతా ప్రమాణాలు, రవాణా, చివరి దశ పంపిణీ వరకు అన్ని అంశాలను అధికారులు సమీక్షించారు. లక్నో, ఆగ్రా, గోరఖ్‌పూర్, వారణాసి, పాట్నా, దర్భంగా, కోల్‌కతా తదితర కీలక ప్రాంతాలకు భారత వాయుసేన విమానాల ద్వారా ప్రశ్నాపత్రాలను తరలించే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి స్థానిక భద్రతా వ్యవస్థల సహకారంతో పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయనున్నారు. పరీక్షల పారదర్శకత, ప్రశ్నాపత్రాల భద్రత, అవకతవకలకు తావులేకుండా ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఈసారి అత్యంత కఠిన చర్యలు చేపడుతున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు.

### వడ్లు కొనేవారు లేరు, విగ్రహాలకు హడావుడా?.

### రేవంత్ సర్కార్‌పై తెలంగాణ వాదుల ధ్వజం



హైదరాబాద్, మే 29 (వార్త నిర్భయం) తెలంగాణ గడ్డపై ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు పై తెలంగాణ వాదులు నుంచి తీవ్ర విమర్శలకు దారితీసింది. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం మొత్తం హాజరుకావడాన్ని తెలంగాణ వాదులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. "ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య" అంటూ మండిపడుతున్నారు. రైతు కష్టాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు తెలంగాణ వాదులులి "రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కళ్లాల్లోనే మగ్గిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతున్నారు. కొనే నాథుడే లేడు. కానీ ఆంధ్రా నాయకుడి విగ్రహ ఆవిష్కరణకు సీఎంతో పాటు మొత్తం క్యాబినెట్ బిజీగా ఉంది" అని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు."పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి సమయం లేదు కానీ, విగ్రహాల ఓపెనింగ్‌లకు మాత్రం మొత్తం ప్రభుత్వ యంత్రాంగం కదులుతోంది. ఇదేనా రైతు ప్రభుత్వం అంటే?" అని ప్రశ్నిస్తున్నారు. రైతు సమస్యలను గాలికొదిలేసి విగ్రహాల ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు."ఎన్కౌంటర్ల నేపథ్యం మరిచారా? "తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఎన్కౌంటర్ల పేరుతో వందలాది తెలంగాణ బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపారు. ఆ పాలనా కాలంలోని ముఖ్యనేత విగ్రహాన్ని నేడు తెలంగాణ నడిబొడ్డున పెట్టడం అంటే అమరుల త్యాగాలను అవమానించడమే" అని తెలంగాణ వాదులు ఆవేదన వ్యక్తం చేశారు."ఉద్యమకారుల రక్తపు మరకలు ఆరకముందే ఆ చరిత్రకు ప్రతినిధిగా ఉన్న వ్యక్తి విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ ద్రోహం కాక మరేంటి?" అని నిలదీస్తున్నారు. కాంగ్రెస్‌పై 'తెలంగాణ ద్రోహి' ముద్ర ఈ చర్యతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ద్రోహిగా ప్రజల ముందు ముద్ర వేసుకుందని తెలంగాణ వాదులు ధ్వజమెత్తారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అనే పేరు చెప్పుకుని, తెలంగాణ మనోభావాలను కించపరిచేలా వ్యవహరించడం దారుణం. ఇది ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేక చర్య" అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు తెలంగాణ అమరవీరులకు, ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధమైన తెలంగాణ వాదులు డిమాండ్ చేశారు.

## మహిళా శక్తి వారోత్సవాలు: అగ్రంపాడులో నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంబం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డ- పలకలపై అక్షరాలు రాయించి చిన్నారులను దీవించిన నాయకులు





హనుమకొండ ప్రతినిధి మే 29 ( వార్త నిర్భయం )

ఆత్మకూరు/పరకాల: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహిళా శక్తి వారోత్సవాల' సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నూతన భవనాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గార్లు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్యా వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు పట్టుకొమ్మలని అన్నారు. మహిళా శక్తి సాధికారతకు మరియు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అన్ని వసతులతో కూడిన ఈ నూతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. చిన్నారులకు అక్షర పాఠాలు: నూతన భవనంలోకి ప్రవేశించిన అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గార్లు చిన్నారులను తమ ఒడిలోకి తీసుకుని పలక, బలపాలు అందించి అక్షరాలు రాయించారు. చిన్నారులకు స్వయంగా అక్షర పాఠాలు నేర్పిస్తూ వారిని ఆశీర్వదించారు. అనంతరం కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను, పౌష్టికాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా వర్గాల మహిళలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్..!

### ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి, బ్యూరో మే 28 (వార్త నిర్భయం) వనపర్తి మండలం దత్తాయపల్లి గ్రామంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం మార్నింగ్ వాక్ చేపట్టారు. గ్రామంలోని వీధుల గుండా కాలినడకన పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ నుంచి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, చెరువు కట్ట, క్రీడా ప్రాంగణం, తాగునీటి ప్లాంటు, సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఆలయ నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పంటలు ఆరబోసుకునేందుకు సీసీ బెడ్ నిర్మాణానికి స్థలాన్ని కూడా పరిశీలించారు. అనంతరం మోటార్ సైకిల్‌పై సమీప తండాలకు వెళ్లి తండావాసులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చూస్తున్నాం గానీ ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే మా గ్రామానికి వచ్చిన పాపాన పోలేదు. నేడు మీరు స్వయంగా వచ్చి సమస్యలు తెలుసుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని గ్రామస్తులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ వెంకటయ్య గ్రామంలో చేపట్టవలసిన పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తన వెంట వచ్చిన అధికారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, సర్పంచ్ వాల్య నాయక్, వార్డ్ సభ్యులు ఎం. వెంకటయ్య, మల్లేష్, వెంకటేష్, జయరాములు, రామకృష్ణ, నాగశేషి, చెన్నయ్య, కుర్మయ్య, ధర్మయ్య, కే. సుదర్శన్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయం రాజ్యాధికారం "కై వనపర్తిలో భారీ బహిరంగ సభ.

### ఈనెల 31న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సభ.

### ఎవరి కులం ఎంతో! వారికంత వాటా.

### డాక్టర్ విశారదన్ రాక




వనపర్తి బ్యూరో, మే 29 (వార్త నిర్భయం) "సామాజిక న్యాయం రాజ్యాధికారం" సాధనకై ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 31న వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జేఏసీ జిల్లా కన్వీనర్ చిలుక బాలరాజ్ సాగర్, వీరపాగ రామకృష్ణ తెలిపారు. "ఎవరి కులం ఎంతో! వారికంత వాటా!!" అనే నినాదంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సాయంత్రం 4 గంటలకు ఈ సభ జరుగుతుంది. సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ స్టేట్ ఛైర్మన్ డాక్టర్ విశారదన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వేల సంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంతం అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ కింద నలిగిపోతోంది. 90% జనాభా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు తరతరాలుగా దోపిడీకి గురై బానిసలుగా బతుకుతున్నారు" అని జేఏసీ నాయకులు ఆరోపించారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలైన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ జీవితాల్లో కొంత మార్పు వచ్చినా, అది తరతరాల అణచివేతకు ఏమాత్రం సరిపోదు. మూడున్నర కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల బానిసత్వం, కటిక పేదరికం బద్దలు కావాలంటే ఒక రాజకీయ భూకంపం రావాలి" అని పిలుపునిచ్చారు. ప్రజలు 'సామాజిక న్యాయ సమరం' సాగించాలని, 'రాజ్యాధికార యుద్ధం' రగిలించాలని వారు కోరారు. "అదే అసలైన ప్రజాస్వామ్యానికి పునాది. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్సీరాం కలలు కన్న బహుజనుల రాజ్యం రావాలి" అని విజ్ఞప్తి చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు ఈనెల 31న జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని జేఏసీ నాయకులు అశోక్, కురుమన్న, కొండన్న యాదవ్ పిలుపునిచ్చారు.

# వర్గీకరణ ఫలాలు అందుకోండి, చదువుతో జీవితాలు మార్చుకోండి.

### నరసింహుల గూడెంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సమావేశం
### వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బొక్కల నారాయణ మాదిగ.

వర్ధన్నపేట, మే 29 (వార్త నిర్భయం) హనుమకొండ జిల్లా అయినవోలు మండలం నరసింహుల గూడెం 'గోటు విలేజ్'లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం జరిగింది. కట్కూరి శివ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ సీనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బొక్కల నారాయణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా బొక్కల నారాయణ మాదిగ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితం. ఎస్సీ మూడు గ్రూపుల్లోని 8వ తరగతి నుంచి పీజీ వరకు ఫెయిల్ అయినా, పాసైనా ప్రతి ఒక్కరూ చదువుకోవాలి. చదువుకున్న వారు ఉద్యోగాలు పొందేలా అవగాహన పెంచుకోవాలి" అని పిలుపునిచ్చారు. 59 ఎస్సీ కులాల్లో మెజార్టీగా ఉన్న మాదిగలతో పాటు మాదిగ సబ్ కాస్ట్, ఇతర గ్రూపుల వారు కూడా గతంలో వర్గీకరణ లేక నిరుత్సాహపడ్డారు. ఇప్పుడు వర్గీకరణ జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఉద్యోగాలకు అప్లై చేసుకోవాలి. విదేశాలకు వెళ్లి చదువుకునేలా ప్రభుత్వం సహకరిస్తోంది. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాలు మీకు పూర్తిగా సహాయపడతాయి" అని తెలిపారు. చదువుతోనే జీవితాలు మారుతాయి. దీనికి డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఉదాహరణ.



ప్రపంచంలో ఎవరూ చదవనంతగా ఆయన చదివారు. ఆయన బాటలో నడిచి అందరూ పై చదువులు చదివి పైకి రావాలి, జీవితాలను బాగు చేసుకోవాలి, ప్రపంచ జ్ఞానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు శాతల వివేక్ మాదిగ, కట్కూరి వెంకటేష్ మాదిగ, సింగారపు సన్నీ మాదిగ, కట్కూరి దీక్షిత్ మాదిగ, రాజు మాదిగ, దీన తేజ మాదిగ, కే. రమేష్ మాదిగ, మంద రాజకుమార్ మాదిగ, కట్కూరి శ్రావణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె లేకుండా చేస్తాం

### ప్రతి కుటుంబానికి అండగా ఉంటా :
### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో, మే 29 (వార్త నిర్భయం) నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి, ప్రతి ఆడపడుచుకు, నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రానున్న కాలంలో నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం" అని శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం స్థానిక దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రూ.3.40 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కును, ఇందిరమ్మ చీరలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికై అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. "డిసెంబర్ 7, 2023న ప్రభుత్వం ఏర్పాటు కాగానే మొదటగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణానికి సంతకం చేసింది. వనపర్తి జిల్లాలోనే ఇప్పటివరకు రూ.30.29 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది" అని వివరించారు. ఆరోగ్య బీమాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచామని, జిల్లాలో 30 వేల కొత్త తెల్ల రేషన్ కార్డులు ఇచ్చామని, ప్రతి కార్డుపై ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యానికి తొలి ప్రాధాన్యం ఇచ్చి 6000 మంది కొత్త టీచర్ల నియామకం, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.207 కోట్లతో 500 పడకల ఆసుపత్రి, ఐ.టి. టవర్, పాలిటెక్నిక్ భవనానికి రూ.10 కోట్లు మంజూరు చేశామన్నారు. పట్టణంలో రూ.70 కోట్లతో సి.సి రోడ్లు వేశామని, మరో రూ.30 కోట్లకు ప్రతిపాదనలు పంపామని చెప్పారు. త్వరలో వనపర్తి మహిళలకు డీజిల్ బంక్ మంజూరు కాబోతోంది. 546 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే మంజూరయ్యాయి. ప్లాట్లు లేని నిరుపేదలకు 1000 ప్లాట్లు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు కట్టించేలా ప్రతిపాదనలు పంపాను" అని వెల్లడించారు. ఇందిరమ్మ గృహ ప్రవేశానికి తన స్వంత డబ్బులతో లబ్ధిదారులకు పట్టు బట్టలు పెట్టిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు సూపర్




మార్కెట్, రైస్ మిల్లు, గోదాములు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.83.76 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇచ్చామని, మొదటి విడతలో 12,669 ఇందిరమ్మ చీరలు, ఇప్పుడు మలి విడతలో 15,000 చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచామని, ప్రమాదవశాత్తూ సంఘంలో మహిళ చనిపోతే రుణం మాఫీ అయ్యేలా ప్రభుత్వమే బీమా చేసిందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్, బస్సులు, గోదాములు అన్నీ మహిళలకే ఇస్తున్నామని చెప్పారు.వై కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కిమ్యానాయక్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో రాణించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది
### నాని ప్రైవేట్ థియేటర్ ప్రారంభం




సూర్యాపేట బ్యూరో మే 29 వార్త నిర్భయం

సూర్యాపేట: ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా యువత స్వయం కృషితో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ కాల్వ సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా నిర్వాహకులు డోగుపర్తి శివసాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాని ప్రైవేట్ ఏసి థియేటర్ ను రెండో వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీరు హుస్సేన్ తో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. నూతన టెక్నాలజీ కనుగుణంగా కొత్త హంగులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మనం వికాస వేదిక అధ్యక్షుడు, సుధా బ్యాంక్ ఎండి, పెద్దిరెడ్డి గణేష్, ఇండేన్ గ్యాస్ నిర్వాహకులు తోట శ్యాం ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ థియేటర్ బర్త్ డే లకు, వివాహ వార్షికోత్సవాలు నిర్వహించుకొనుటకు అందమైన వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. నూతన టెక్నాలజీ కి మారుతున్న కాలానుగుణంగా మర్చిపోలేని కానుక ప్రైవేట్ థియేటర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డోగుపర్తి శివసాయి సృజనాత్మకతతో కొత్త ఆలోచనలు వినోదం ఎంటర్టైన్మెంట్ కి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు



రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, డోగుపర్తి మల్లేష్, వెంకట నరసయ్య, చిన్న బాలకృష్ణ, లక్ష్మీ నరసయ్య, తెడ్ల పరమాత్మ, టి, లక్ష్మీనారాయణ, సాయి తేజ, రాచూరి సుమన్, తదితరులు పాల్గొన్నారు



# సీసీ కెమెరాలతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశాం

### టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య వెల్లడి

సూర్యాపేట బ్యూరో మే 29 వార్త నిర్భయం

సూర్యాపేట: మహిళ మెడలోని 18 గ్రాముల బంగారు పుస్తెలతాడును దోచుకున్న ఆటో డ్రైవర్‌ను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు సూర్యాపేట టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన చివ్వెంల మండల కేంద్రానికి చెందిన 65 ఏళ్ల మహిళ ధనలక్ష్మి సూర్యాపేట ఖమ్మం అండర్‌పాస్ వద్ద వాహనం కోసం ఎదురుచూస్తుండగా ఆటో డ్రైవర్ ఆమెను ఆటోలో ఎక్కించుకున్నాడన్నారు. అనంతరం ఖమ్మం రోడ్డులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి ఆమె మెడలో ఉన్న 18 గ్రాముల బంగారు పుస్తెలతాడును దొంగిలించి పరారైనట్లు వెల్లడించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా ఆటో నెంబర్ ‌ఞ్రా 24 ౨జ 5480గా గుర్తించినట్లు తెలిపారు. ఆటో నెంబర్ ఆధారంగా నిందితుడు ఆత్మకూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన భూతం మహేష్ గా గుర్తించామని




చెప్పారు. నిందితుడు సూర్యాపేట పట్టణంలోని శ్రీనివాస్ నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.నిందితుడి వద్ద నుంచి 18 గ్రాముల బంగారు పుస్తెలతాడు, ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై వెంకన్న, సిబ్బంది శ్రీరాములు, రామనర్సయ్య, టెక్నికల్ టీంను ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అభినందించారు.

## తూకం వేసిన వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలి
## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు.



వనపర్తి బ్యూరో, మే 29 (వార్త నిర్భయం) ఆత్మకూరు, మదనపూర్ మండలాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, తూకం పట్టి నిల్వ ఉంచిన ధాన్యాలను సత్వరమే తరలించాలని బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆత్మకూర్ పిఎసిఎస్ పరిధిలోని గ్రామాల్లో మరియు రేచింతల ౹ాూజూ పరిధిలో తూకం చేసి నిల్వ ఉంచిన వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాబా శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ అసెంబ్లీ కో కన్వీనర్ రేచింతల శ్రీనివాస్, మదనపురం మండల బీజేపీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మదనాపురం మాజీ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్ -2026
## జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి గండూరి కృపాకర్



సూర్యాపేట బ్యూరో మే 29 వార్త నిర్భయం

అండర్ 9,15. బాల, బాలికలకు చెస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 31వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్ బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించబడతారని మరియు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందిఇస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ ప్రతినిధి మే 29 ( వార్త నిర్భయం )

హనుమకొండ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ -- మెప్మా హనుమకొండ ఆధ్వర్యంలో బొక్కల గడ్డ లోని సిటిజన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహిళా సమైక్య సంఘాల 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సమైక్య గ్రూపుల ద్వారా ఆదాయ మార్గాలు ఏర్పరుచుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటున్న మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి నూతన పథకం ప్రజలకు చేరాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే ఆర్పీలు, మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా మహిళా సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేస్తున్న మహిళా సంఘాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సమైక్యలకు స్థానిక ఎమ్మెల్యేగా అన్ని విధాలుగా అండగా ఉంటానని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,ఓబీసీ చైర్మన్ బొమ్మతి విక్రమ్,డివిజన్ అధ్యక్షులు శివాజీ మెప్మా అధికారులు, కార్పొరేటర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గంగవరం క్రికెట్ టోర్నమెంట్ కు "కంబాల" 30 వేలు రూపాయలు ప్రైజ్ మనీ అందజేత



రంపచోడవరం మే 29 (వార్త నిర్భయం )

పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజీపీఎల్ సీసన్-7, శ్రీ కలుముల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్, విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది.బిఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయుకులు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.బిఈ క్రికెట్ టోర్నమెంట్ కు కంబాల శ్రీనివాసరావు మొదటి ప్రైజ్ మనీ 30,000 రూపాయలు అందజేశారు.ఆయన అందుబాటులో లేకపోవడం ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు విజేతలకు ప్రైజ్ మనీ, ట్రోఫీని పంపిణీ చేసారుఈ సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించే ముందు, కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి గంగవరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, సహకారం అందించాలని కోరగా స్పందించిన ఆయన టోర్నమెంట్ నిర్వహించుకోండి అని భరోసా కల్పించి, మొదట ప్రైజ్ మనీ 30,000 రూపాయలు తానే ఇస్తానని ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు